ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 15.05.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలో ఈ ఉదయం సరస్వతీ నదీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి.
2. హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలో పెద్ద సంఖ్యలో నరికివేసిన చెట్లను పునరుద్ధరించకపోతే రాష్ట్ర ప్రభుత్వం పై కఠిన చర్యలు తప్పవని సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ రోజు తేల్చి చెప్పింది.
3. ఆఫ్రికా ఖండానికి చెందిన 25 మంది మిస్ వరల్డ్ పోటీదారులు ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటిస్తారు. యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకుంటారు.
4. రాగల 24 గంటల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

--------------------

**సరస్వతీ పుష్కరాలు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రం త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించడంతో సరస్వతి నదికి పుష్కరాలు వచ్చాయి. తొగుట ఆశ్రమం పీఠాధిపతి

మాధవనంద సరస్వతి స్వామిజీ పుష్కరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రివేణి సంగమం వద్ద కుటుంబ సమేతంగా పుష్కర స్నానం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో వస్తున్న భక్తులు పవిత్ర స్నానాలు చేసి కాళేశ్వర ముక్తీశ్వరుడిని దర్శించుకుంటున్నారు. అందుకు అనుగుణంగా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**పెద్దపల్లి, పీటీసీ**

-------------------

**పుష్కరాలు యాడ్**

ఈ నెల 26 వరకు జరగనున్న ఈ పుష్కరాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి రోజు సరస్వతి ఘాట్‌లో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి 11 గంటల వరకు యాగాలు నిర్వహిస్తారు. అలాగే సాయంత్రం 6 గంటల 45 నిమిషాల నుంచి ప్రత్యేక సరస్వతి నవరత్నమాల హారతి ఇస్తారు. ఈ పుష్కరాలకు హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ వివిధ ప్రాంతాల నించి ప్రత్యేక బస్సులు నడుపుతోంది. పవిత్ర సరస్వతి నదీ పుష్కరాలు ప్రారంభమవుతున్న సందర్భంగా భక్తులకు శుభాలు కలగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సాయంత్రం కాళేశ్వరంలోని సరస్వతీ ఘాట్ వద్ద ఏర్పాటు సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

**డెస్క్**

---------------------

**కంచ గచ్చిబౌలి**

హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలో పెద్ద సంఖ్యలో నరికివేసిన చెట్లను పునరుద్ధరించకపోతే రాష్ట్ర ప్రభుత్వం పై కఠిన చర్యలు తప్పవని సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ రోజు తేల్చి చెప్పింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సహా అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. అలాగే చెట్ల నరికివేతకు పర్యావరణ అనుమతులు తీసుకున్నారా లేదా స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

**డెస్క్**

---------------------

**మిస్ వరల్డ్**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆఫ్రికా ఖండానికి చెందిన మిస్ వరల్డ్ పోటీదారులు ఈరోజు పర్యటించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 25 మంది జిల్లాలోని భూదాన్ పోచంపల్లి లో ఏర్పాటుచేసిన ఇండో వెస్ట్రన్ ఇక్కత్ వస్త్రాల ప్రదర్శన స్టాళ్లను పరిశీలిస్తారు. ఈ స్టాళ్ళలో పుట్టపాక తేలియా రుమాల్,

సిద్దిపేట గొల్లభామ చీరలు, గద్వాల, నారాయణపేట వస్త్రాలను ప్రదర్శిస్తారు. అలాగే కరేబియన్ దీవులకు చెందిన పది మంది మిస్ వరల్డ్ పోటీ దారులు హైదరాబాద్ నుంచి బయలుదేరి సాయంత్రం యాదగిరిగుట్టకు చేరుకుంటారు. అనంతరం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుంటారు. మిస్ వరల్డ్ పోటీదారుల రాక కోసం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంష్ యాదవ్ లు తెలిపారు.

**పీటీసీ/యాదాద్రి భువనగిరి**

---------------------

**మిస్ వరల్డ్ పోటీదారులు**

కాగా వరంగల్లోని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయాన్ని, ఓరుగల్లు కోటను సందర్శించిన పలు పాశ్చాత్య దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీదారులు తెలంగాణ, దాని సంస్కృతి సాంప్రదాయాలకు ముగ్ధులైనట్లు ఆకాశవాణికి తెలిపారు.

**సౌండ్ బైట్స్... యూఎస్ఏ, కెనడా, అర్జెంటీనా, పనామా పోటీదారులు**

**వరంగల్ జిల్లా పి టి సి**

----------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------

**CBC:**

కేంద్ర సమాచార ప్రసార శాఖ విభాగం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ హైదరాబాద్‌లో కోఠి వద్ద ఉన్న కార్యాలమం కొత్తగా ఏర్పడిన కవాడీగూడలోని CGO కాంప్లెక్స్ కార్యాలయానికి మారింది. CBC అదనపు డైరెక్టర్ జనరల్ శృతీ పాటిల్ నూతన కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. పత్రికా సమాచార కార్యాలయం, ప్రచురణల విభాగం, తదితర కార్యాలయాలతో పాటూ ఇకపై CBC కార్యాలయం కూడా CGO కాంప్లెక్స్ నుంచి పని చేస్తుంది.

**MSM/ MSL**

---------------------

**బండి సంజయ్**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపై రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని గత నెలలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. సైనిక్ స్కూలు ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**పిటిసి, కరీంనగర్**

---------------------------------

**తిరంగా యాత్ర**

రాష్ట్రంలో ఈ నెల 17 నుంచి సిటిజన్స్ ఫోరం ఫర్ నేషనల్ సెక్యూరిటీ సంస్థతో కలసి తిరంగా యాత్రను నిర్వహిస్తామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. 17వ తేదీ సాయంత్రం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి తిరంగా యాత్ర మొదలవుతుంది. 18 నుంచి 20 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో యాత్ర నిర్వహిస్తామని, 21 నుంచి 23 వరకు అన్నిమున్సిపాలిటీలు, శాసనసభ నియోజకవర్గ కేంద్రాల్లో తిరంగా యాత్ర చేపడతామని పేర్కొన్నారు.

**డెస్క్**

--------------------------

**వాతావరణం**

రాగల 24 గంటల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ

చేసింది. మిగిలిన జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది. అలాగే వచ్చే మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

**పీఎస్**

-----------------------

**పశుభాగ్యం**

వనపర్తి జిల్లా లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న పశుభాగ్యం కార్యక్రమంలో పశువుల పాకల నిర్మాణానికి 100 శాతం సబ్సిడీ అందిస్తున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గోపాల్ పేట ఉపాధి హామీ పథకం ఏ.పీ.ఓ నరేంద్ర చారి సూచించారు.

**సౌండ్ బైట్: ఏపీవో**

**పీటీసీ/వనపర్తి**

-------------------

**జల్ సంచయ్ – జన్ భాగీదారి**

భూగర్భ జలాలను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ సంచయ్- జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో ఇంకుడు గుంతలు, వ్యవసాయ చెరువులు నిర్మిస్తున్నారు. ఉపాధి

హామీ పథకం కింద ఇప్పటి వరకు 300కి పైగా ఇంకుడు గుంతలు తవ్వినట్లు అదనపు ప్రోగ్రాం ఆఫీసర్ ప్రమీల ఆకాశవాణికి తెలిపారు.

**సౌండ్ బైట్**

**PTC- B.KGM**

-------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------